

స్థానిక రిజర్వేషన్లపై.. ఉత్కంఠ

- ఎన్నికల్లో అమలుకు ప్రభుత్వం సన్నాహాలు
- మండలం యూనిట్‌గా రిజర్వేషన్లు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఇది వరకే ఆర్డినెన్స్
- జిల్లాలో 536 సర్పంచ్.. 4,656 వార్డులు
- 25 జడ్పీటీసీ.. 233 ఎంపీటీసీ స్థానాలు
- పల్లెల్లో స్థానిక పోరు రిజర్వేషన్లపైనే చర్చ

కామారెడ్డి, జూలై 23(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లు ఎలా ఉండబోతున్నాయి. ఏ పంచాయతీ ఏ రిజర్వేషన్ అవుతుంది.. ఏ జడ్పీటీసీ స్థానం ఏ వర్గానికి రిజర్వ్ కానుంది అనేదానిపైనే పల్లెల్లో చర్చసాగుతుంది. త్వరలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించనున్న నేపథ్యంలో సర్వత్రా ఎన్నికల రిజర్వేషన్లపైనే ఉత్కంఠ నెలకొంటుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలుచేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్‌కు పంపారు. రిజర్వేషన్ల అమలు గవర్నర్‌కోర్టులో ఉంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు పెద్దపీట వేయనుంది. 42శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లు కలిపిచేందుకు ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. త్వరలోనే రిజర్వేషన్లు ఖరారు కానున్నట్లుతెలుస్తుంది. అయితే మండలంయూనిట్‌గా రిజర్వేషన్‌లు ఖరారుచేయనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే పాతపద్దతి రిజర్వేషన్లను ప్రభుత్వం రద్దుచేసింది.

మండలం యూనిట్‌గా రిజర్వేషన్‌లు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో మొత్తం 536 సర్పంచ్ స్థానాలు ఉండగా 4656 వార్డులు ఉన్నాయి. జిల్లా ఏర్పడినప్పుడు 22 జడ్పీటీసీ స్థానాలు ఉండగా కొత్తగా 3 మండలాలు ఏర్పడడంతో వాటితో కలిపి జడ్పీటీసీ స్థానాల సంఖ్య 25కు చేరింది. గతంలో ఎంపీటీసీ స్థానాలు 237 ఉండగా బిచ్కుంద మున్సిపాలిటిగా ఏర్పడడంతో నాలుగు ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. దీంతో వాటి సంఖ్య 233కు చేరింది.గ్రామపంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మండలాన్ని యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్లు కేటాయించనున్నారు. ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లాను యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్‌లు ఖరారుచేయనున్నారు. జడ్పీ చైర్మన్‌లకు మాత్రం రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్‌లు ఖరారుచేయనున్నారు. గత ఎన్నికల్లో పంచాయతీలకు కూడా రాష్ట్రస్థాయి యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్‌లు ఖరారుచేశారు. కాని ఈ సారి మండలాన్ని, జిల్లాను యూనిట్‌గా చేసుకుని రిజర్వేషన్‌లు ఖరారుచేసే అవకాశం ఉంది.

గతంలో రిజర్వేషన్‌లు ఇలా..

2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో 526 గ్రామ పంచాయతీలు ఉండగా ఆయా గ్రామాల్లో సర్పంచ్ పదవులకు రిజర్వేషన్‌లు అమలుచేశారు. గత ఎన్నికల్లో పంచాయతీలుగా ఏర్పడిన గిరిజన తండాలన్నింటికి ఎస్టీ రిజర్వేషన్లు అమలుచేశారు. ఆ సమయంలో 68 పంచాయతీలలో సర్పంచ్‌లతో పాటు వార్డు స్థానాలను గిరిజనులకే కేటాయించారు. అవి పోను మిగిలిన వాటిలో ఎస్‌సీ, ఎస్‌టీ రిజర్వేషన్‌లు అమలు చేశారు. తర్వాత బీసీలకు కేటాయించారు. జిల్లాలోని 22 జడ్పీటీసీ స్థానాల్లో మహిళలకు 11 రిజర్వ్ కాగా పురుషులకు 11 స్థానాలు కేటాయించారు. ఇందులో ఎస్‌టీలకు 2 కేటాయించగా మరోకటి జనరల్‌గా రిజర్వ్ అయింది. ఎస్‌సీలకు నాలుగు స్థానాలు, బీసీలకు 5, జనరల్ 11 స్థానాలు రిజర్వ్ అయ్యాయి.ఇక ఎంపీటీసీ స్థానాలు 236 ఉండగా ఇందులో ఎస్‌టీలకు 21, ఎస్‌సీలకు 39, బీసీలకు 63, జనరల్ 113 రిజర్వ్ అయ్యాయి. అయితే ఈసారి బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కలిపించనున్న నేపథ్యంలో ఆ ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలుచేయనున్నారు.

పాత పద్ధతి రద్దు

గత ప్రభుత్వం వరుసగారెండు పర్యాయాలు రిజర్వేషన్లు ఖరారుచేసిన విషయం తెలిసిందే. అయితే

(మిగతా 8వ పేజీలో)


జలకళను సంతరించుకున్న నల్లవాగు మత్తడి

హమ్మయ్య.. నల్లవాగు నిండింది

- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద
- చిగురిస్తున్న రైతుల ఆశలు

నిజాంసాగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు నాన్ కమాండ్ ఏరియాలోని నల్లవాగు మత్తడి నిండింది. ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు వస్తూ ఉండడంతో పొంగిపొర్లుతోంది. నల్లవాగు మత్తడి ఆయకట్టు రైతుల ఆశలు చిగురిస్తూ ఉన్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు నాన్ కమాండ్ ఏరియా రైతన్నకి వర్షాకాలం పైర్లకు ఢోకా లేదని రైతులు భావిస్తున్నారు. మండలంలోని నరసింగరావుపల్లి గ్రామ శివారులో పూర్వకాలం మంజీరా ఉపనదిపైన నల్లవాగు మత్తడి నిర్మాణం చేశారు. అప్పట్లో 1700 ఎకరాలకు సాగునీరు అందించేందుకు నిర్మాణం చేసి జాతికి అంకితం చేశారు. కాలక్రమేనా నల్లవాగు మత్తడిలో పూడిక వచ్చి చేరి నీటి సామర్థ్యం కరిగిపోయింది. 1700 ఎకరాలకు సాగునీరు అందించే ఈ మత్తడి 600 ఎకరాలకు సాగునీరు అందించేందుకు పరిమితమైంది. నల్లవాగు నమ్ముకున్న మాగి, గోర్గల్, వడ్డేపల్లి, మరిపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలతో పాటు నర్సింగ్‌రావుపల్లి, వెలగనూర్, మంగళూరు గ్రామాల రైతులకు నిరాశే మిగిలింది. మత్తడిలో పూడికతో పాటు కుడి ఎడమ కాలువలు అధ్వానస్థితి చేరుకుపోయాయి ఈ కాలువలకు గండ్లు పడ డంతో ఈ గ్రామాల సాగు భూములకు సక్రమంగా నీరు అందలేక పోతోంది.

పోచారం ప్రాజెక్టులోకి కొత్త నీరు

- 500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నాగిరెడ్డిపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): పోచారం ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి కొత్త వరద నీరు వచ్చి చేరుతోంది. లింగంపేట, గుండారం వాగుల ద్వారా ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్టు డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోకి 500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నట్లు ఆయన తెలిపారు. గుండారం వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 1.820 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 0.275 టీఎంసీల నీరు ఉన్నట్లు డీఈఈ తెలిపారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న గుండారం వాగు


రోడ్డు పక్కన గుంతను పూడ్చిన దృశ్యం

గుంత పూడ్చివేత

రాజంపేట, జూలై 23(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంలోని న్యూబీసీ కాలనీ సమీపంలో ప్రధాన రహదారి పక్కన సోమవారం 'గుంత తీశారు.. పూడ్చడం మరిచారు' అనే కథనం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం గుంతను పూడ్చివేశారు. గుంతను పూడ్చి సమస్యను పరిష్కరించినందుకు స్థానికులు 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపారు.

చెరువుల్లో ఎలాంటి దిమ్మెలు, జాలీలు, కర్రలు అడ్డుగా పెట్టరాదు

- జిల్లా మత్స్యశాఖాధికారి శ్రీపతి

కామారెడ్డి టౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు సంఘం పరిధిలోని 100 ఎకరాల ఆయకట్టు పైబడిన చెరువుల కట్టలకు ఎలాంటి దిమ్మెలు, జాలీలు, కర్రలు అడ్డుగా పెట్టరాదని జిల్లా మత్స్యశాఖాధికారి శ్రీపతి తెలిపారు. వీటిని ఏర్పరచడం వల్ల చెరువుల కట్టలు, కుంటలు తెగిపోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఏదైన మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కాని, మత్స్యకారులు కాని ఈ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


మహాలక్ష్మి పథకం సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం

మహాలక్ష్మి పథకం మహిళలకు వరం

బాన్సువాడ టౌన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిదని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన మహాలక్ష్మి పథకం సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళలకు వరంలా నిలిచిందన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా జిల్లాలో నాలుగు కోట్ల మహిళలు లబ్ధి పొందినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికీ రూ.6,680 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. అనంతరం ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను ప్రయాణికులను శాలువాలతో సన్మానించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డిపో మేనేజర్ సరితాదేవి, నాయకులు, తదితరులున్నారు.

విద్యార్థుల్లో పఠన సామర్థ్యాలను పెంపొందించాలి

- డీఈవో రాజు

కామారెడ్డి టౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో పఠన సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి రిసోర్స్ ఉపాధ్యాయులకు 'గ్రంథాలయ నిర్వహణ' అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పుస్తకాలు చదవడం ఒక అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

మంచం పట్టిన దేమికలాన్

- గ్రామంలో వాంతులు, విరోచనాలతో పలువురికి అస్వస్థత
- ఇటీవల డయేరియాతో తండ్రీకొడుకుల మృతి
- గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు

తాడ్వాయి/కామారెడ్డి టౌన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): తాడ్వాయి మండలంలోని దేమికలాన్ గ్రామంలో పది రోజుల నుంచి ఎస్సీ వాడలో వాంతులు, విరోచనాలతో గ్రామస్థులు మంచం పట్టారు. డయేరియా ప్రబలడంతో అప్రమత్తమైన అధికారులు బుధవారం గ్రామంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. గ్రామంలో సుమారు 30 మంది వరకు అస్వస్థతకు గురైనట్లు అధికారులు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ లోపంతోనే అతిసారం అధికం అయినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన ఎనిమిది మంది కామారెడ్డి జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య అధికారులు గ్రామంలో ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్నారు. డీఎంహెచ్‌వో చంద్రశేఖర్ గ్రామాన్ని సందర్శించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామంలో కలుషిత నీరు, కల్లు, కలుషిత ఆహారం తినడం వల్లనే వాంతులు, విరోచనాలకు కారణంగా అనుమానం వ్యక్తం చేశారు. కల్లు దుకాణాల్లోని శాంపిళ్లను సేకరించాలని అధికారులను ఆదేశించారు. బయట ఆహార పదార్థాలు తినవద్దని, కాచి వడబోసిన నీటిని తాగాలని సూచించారు. గ్రామంలో మండల అధికారులు వచ్చి అస్వస్థతకు కారణాలపై ఆరా తీస్తున్నారు. కాగా బుధవారం అస్వస్థతకు గురైన వారిని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.


వాంతులు, విరోచనాలు అయిన పేషెంట్‌కు సెలైన్ ఎక్కిస్తున్న డీఎంహెచ్‌వో

వారం రోజుల వ్యవధిలో తండ్రి, కొడుకు మృతి

దేమికలాన్ గ్రామంలో 10 రోజులుగా డయేరియా ప్రబలడంతో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకు మృతి చెందడం కలకలం రేపుతోంది. వారం రోజులుగా తీవ్ర వాంతులు, విరోచనాలతో ఇంటి వద్దనే సాధారణ చికిత్స పొందుతూ మెట్టు సాయిలు (70) ఈనెల 14వ తేదీన మృతి చెందాడు. సాయిలు మృతి చెందిన వారం రోజులకే అతడి కుమారుడు మెట్టు స్వామి(34) వాంతులు విరోచనాలతో మంచం పట్టాడు. కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఈనెల 22న మృతి చెందాడు. కాగా వీరిద్దరు డయేరియా కారణంగానే మృతి చెందినట్లు వైద్యాధికారులు నిర్ధారించలేదు.


కామారెడ్డి జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

దేమికలాన్‌లో మరణాలు డయేరియాతో కాదు

కామారెడ్డి, జూలై 23(ఆంధ్రజ్యోతి): దేమికలాన్‌లో మరణించిన ఇద్దరు డయేరియాతో మరణించారన్నది అవాస్తవమని బుధవారం ఆర్డీవో వీణ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామంలో చిన్నకొనేరు భూమయ్య(72), మెట్టు స్వామి డయేరియాతో మృతి చెందినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు ఎవరు నమ్మొద్దని, వారిరువురి మృతిపై తాను, డీఎంఅండ్‌హెచ్‌వో, మిషన్ భగీరథ ఈఈ, తహసీల్దార్,

(మిగతా 8వ పేజీలో)

అధికారుల నిర్లక్ష్యం వల్లే వాంతులు, విరోచనాలు

- పోతరాజు సాయిలు, దేమికలాన్

గ్రామ కార్యదర్శి సరిగ్గా పని చేయడం లేదని అధికారుల నిర్లక్ష్యంతోనే వాంతులు, విరోచనాలు అయ్యాయి. గ్రామంలో పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వ్యాధులు సంక్రమిస్తున్నాయి. ఇకనైనా అధికారులు, గ్రామస్థులు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

కామారెడ్డి టౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలు, కళాశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకుని విద్యా సంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదని అన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యా సంస్థలకు సంవత్సరాల తరబడి రావలసిన స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ 8 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్‌ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను, మరుగుదొడ్లను, వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు, మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేట్ విద్యా సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు



విద్యాసంస్థలను మూసివేస్తున్న దృశ్యం


విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పరిక్షిస్తున్న కలెక్టర్

మొక్కల సంరక్షణ బాధ్యత అందరు తీసుకోవాలి


- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రకృతిలో మొక్కల సంరక్షణ బాధ్యత అందరూ తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం దేవునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన వన మహోత్సవానికి ఆయన హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షణ చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో గుణకారాల కృత్యాలను చేయించారు. ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్, ఇతర విద్యాశాఖ కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులందరికి పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు, యూనిఫారంలు అందాయా లేదా అన్న విషయం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో వంటశాలను పరిశీలించి పరిశుభ్ర వాతావరణంలో విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సూచించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని యోగభవన్ వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి ఎల్లయ్య, క్వాలిటీ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాకిషన్ పాల్గొన్నారు.

దేవునిపల్లి పీహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్

దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దేవునిపల్లి వైద్యాధికారి, దోమకొండ డిప్యూటీ డీఎంహెచ్‌వో లేకపోవడంతో షోకాజ్ నోటీసులు ఇవ్వాలని డీఎంహెచ్‌వోకు ఆదేశించారు. వర్షాకాలం వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్యసేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు, ఆసుపత్రిని ఎల్లప్పుడూ పరిశుభ్రతగా ఉంచాలన్నారు.

ఆవును లాక్కెళ్లిన చిరుత పులి


వివరాలు సేకరిస్తున్న ఫారెస్టు అధికారులు

రామారెడ్డి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రామారెడ్డి, మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పది రోజుల కిందట పెద్దపులి కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. పులి ఆనవాళ్ల కోసం అటవీ శాఖ అధికారులు గాలింపు చర్యల్లో భాగం గా అడవుల్లో ట్రాకింగ్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే ఈ పది రోజుల వ్యవధిలో పెద్దపులి జాడ కనిపించలేదు. కానీ చిరుత ఆవును లాక్కెళుతున్న వీడియోలు బయటకు వచ్చాయి. ఈ వీడియోలను ఫారెస్టు అధికారులు బుధవారం రిలీజ్ చేసినట్లు తెలిసింది. దీనిపై సమగ్ర విచారణ జరుపనున్నారు.

ఆందోళనకు గురవుతున్న గ్రామస్థులు

జిల్లాలో పెద్దపులి, చిరుతపుల సంచారం గ్రామాల్లో భయాన్ని కలిగిస్తోంది. పది రోజుల క్రితం పెద్దపులి కదలికలు గుర్తించిన అటవీ శాఖ అధికారులు, తాజాగా చిరుతపులి కదలికలు ధ్రువీకరించారు. మాచారెడ్డి, రామారెడ్డి మండలాల అటవీ ప్రాంతాల్లో ఈ రెండు మృగాల సంచారంతో తండాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్నారు. బుధవారం పులి, చిరుతల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

రాత్రి వేళ బయటకు రావద్దు

అత్యవసరమైతే తప్ప గ్రామస్థులు రాత్రి వేళల్లో బయటకు రావద్దని అటవీశాఖ అధికారులు గ్రామాల్లో, తండాల్లో సూచిస్తున్నారు. రాత్రి వేళల్లో దాడులు చేసే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. ఇదే విషయాన్ని గ్రామాల్లో, తండాల్లో దండోరా ద్వారా, అటవీ శాఖ అధికారులు మైకు ద్వారా ప్రజలకు తెలియజేశారు. ప్రజలు పోలీసులు ఫారెస్టు అధికారుల సలహాలు, సూచనలు, పద్ధతులు పాటించాలని ఫారెస్టు రేంజ్ అధికారి దివ్య పేర్కొన్నారు.

మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు



బోధన్‌లో మహాలక్ష్మి ఉత్సవాల దృశ్యం

బోధన్,జూలై23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం ప్రారంభించడం జరిగిందని, దీనికి మహిళల నుంచి విశేష స్పందన వచ్చిందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. బుధవారం బోధన్ ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆర్టీసీ డిపోల్లో వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు పద్మాసింగ్, మహిళ సాధికారిత అధ్యక్షురాలు స్వప్న, పట్టణ సీఐ వెంకట నారాయణ, బోధన్ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పోచారంలో బ్రాయిలర్ పౌల్ట్రీఫాం తనిఖీ



పౌల్ట్రీఫాంను తనిఖీ చేస్తున్న మండల అధికారులు, పోలీసులు

ఎడపల్లి,జూలై23(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామ శివారులో గల బ్రాయిలర్ పౌల్ట్రీఫాంను మండలస్థాయి అధికారులు బుధవారం సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పౌల్ట్రీఫాంలో ఉన్న బ్రాయిలర్ కోడి పిల్లలకు దాణాతోపాటు యూరియాను అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోచారం గ్రామ శివారులోగల మొహమ్మద్ నయీం బ్రాయిలర్ పౌల్ట్రీఫాంలో కోడి పిల్లలకు దాణాతో పాటు యూరియాను అందిస్తున్నారన్న అనుమానంతో తనిఖీ చేయడం జరిగిందని, పౌల్ట్రీ ఫాంలో ఎలాంటి యూరియా నిల్వలు కనిపించలేదన్నారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. పౌల్ట్రీఫాంను తనిఖీ చేసిన వారిలో ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి, మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ, ఎడపల్లి పోలీసులు తదితరులు ఉన్నారు.

క్రైం సమాచారం

విద్యుదాఘాతంతో పాడి గేదె మృత్యువాత

కామారెడ్డిటౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన కుంబాల రాజారాం పాడి గేదె బుధవారంవిద్యుదాఘాతంతో మృతి చెందింది. గ్రామ శివారులో మేతకు వెళ్లిన గేదె గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ సరఫరా జరిగి మృతి చెందినట్లు బాధితుడు రాజారాం తెలిపారు. మృతి చెందిన పాడి గేదె విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం బాధితున్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

రెంజల్,జూలై23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బేగరి సింధూజ(28)అనే వివాహిత ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని రెంజల్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన బేగరి సింధూజ మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగడంతో భర్త రవి ఇంటి పక్క వాళ్ల కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందిందని అన్నారు. వివాహిత గత కొంతకాలం నుంచి మానసిక పరిస్థితి బాగా లేక చనిపోతానని చెబుతుండేదని, కుటుంబ సభ్యులు కౌన్సిలింగ్ ఇచ్చిన కూడా ఆమె ప్రవర్తనలో మార్పు రాక మంగళ వారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని ఆయన అన్నారు. మృతురాలి తండ్రి సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై చంద్ర మోహన్ తెలిపారు.

ఉరేసుకొని యువకుడి బలవన్మరణం

మాక్లూర్ , జూలై 23 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారమంద గ్రామానికి చెందిన ప్రవీణ్ (20) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతుడు ఇంటర్మీడియట్ వరకు చదువుకొని చదువులో ముందుకు పోలేక కూలీ పని చేస్తుండేవాడు. ద్విచక్ర వాహనం కావాలని తండ్రిని డిమాండ్ చేయగా తర్వాత కొనిస్తామని చెప్పిన వినిపించుకోక మనస్తాపానికి గురై మంగళ వారం రాత్రి 9 గంటల సమయంలో గ్రామ శివారులోని హనుమాన్ గుడి దగ్గర చింతచెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తల్లి చంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ..

పిట్లం జూలై 23(ఆంధ్రజ్యోతి):మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన దత్తాత్రి(45)చెట్టుకు ఉరేసుకొని మృతి చెందడం జరిగిందని ఎస్సై రాజు తెలిపారు.పోలీసులు బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం అన్నారం గ్రామానికి చెందిన దత్తాత్రి కూలిపని చేస్తూ చాలాకాలం నుంచి మానసికస్థితి సరిగా లేక పోవడంతో అతను అన్నారం తండాకు వెళ్లే రోడ్డుపక్కన చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి అన్న మోహన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.మృతునికి ఇద్దరు కుమారులు సంతానం కలరు.

ఒకరికి జైలు శిక్ష

ముప్కాల్ , జూలై 23 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ కొప్పల ప్రశాంత్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై రజనీకాంత్ బుధవారం తెలిపారు. ముప్కాల్ మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా మద్యం తాగి డ్రైవింగ్ చేస్తు పట్టుబడ్డ ప్రణీత్‌ను ఈ రోజు కోర్టుకు హాజరు పర్చగా ఆర్మూర్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ రెండు రోజుల పాటు సాధారణ శిక్ష విధించారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇందల్వాయి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన గంగనర్సయ్య (60) తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై సందీప్ బుధవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న గంగనర్సయ్య మంగళవారం రాత్రి తన పనులు ముగించుకొని తన సొంత గ్రామమైన గన్నారం వెళ్తుండగా గన్నారం పెద్దమ్మ గుడి వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు భార్య ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



బంద్‌లో పాల్గొన్న విద్యాసంఘాల నాయకులు



బోధన్‌లో..



పాఠశాల నుంచి తిరిగి వెళ్తున్న విద్యార్థులు

పెర్కిట్ /ముప్కాల్ /కమ్మర్‌పల్లి/బోధన్/మోర్తాడ్/నవీపేట్, జూలై23(ఆంధ్రజ్యోతి):విద్యారంగంలో నెల కొన్న సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. విద్యాసంఘాల బంద్ పిలుపు మేరకు పట్టణంలోని పాఠశాలలు, విద్యార్థి సంఘాలు బంద్‌చే యించారు. అన్ని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు విజయవంతంగా బంద్‌ను పాటించాయి. విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని, విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగం పట్ల ఎలాంటి సమస్యలు పరిష్కరించలేకపోవడం సబబు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి అనిల్, ఏఐపీయుఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి గోపాల్, ఇతర నాయకులు శ్రావణ్,మమత, దినేష్, సాయి పాల్గొన్నారు.

● సీఎం దిష్టిబొమ్మ దహనం

ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గప్రసాద్, ఏరియా అధ్యక్షుడు డి. నికిల్, మనోజ్, బాను, అశోక్, ప్రభాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో:పెండింగ్‌లో ఉన్నఫీజు రియాంబర్స్‌మెంట్ స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయా లంటూ తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయినట్లు పీడీఎస్‌యూఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు నిఖిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన బకాయిలను, ఫీజు రి యాంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యార్థుల నియంత్ర ణచట్టం లేకపోవడంతో యాజమాన్యులు ఇష్ట రీతిన ఫీజులను పెంచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రు లపై పెనుభారం వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధు,ఆనంద్,చరణ్,భాను పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో:పెండింగ్‌లోఉన్న ఫీజురియాంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలంటు పీడీఎస్‌యూ బుధవారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయినట్లు పీడీఎస్ యూ ఆర్మూర్ ఏరియా నియామకులు కలాలి భాను చందర్ తెలిపారు.ఈకార్యక్రమంలోరాకేష్,స్వామి,పాల్గొన్నారు.

బోధన్‌లో: విద్యారంగ సమస్యల పరిష్కారానికై వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంటర్ కళాశాల, పాఠశాలల బంద్ బోధన్‌లో విజయవంతమైందని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాసంస్థలు బంద్ పాటించాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మొసిన్, సాయికుమార్, అరుణ్, రాజన్న, నాగరాజు, సాయినాథ్, శ్రీకాంత్, విఘ్నేష్, విద్యార్థులుపాల్గొన్నారు.

మోర్తాడ్‌లో: మోర్తాడ్ మండలంలో పాఠశాలల బంద్ విజయవంతం అయింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియా ంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఇచ్చిన పిలుపు మేరకు బంద్ జరుగింది. పీడీఎస్‌యూ విద్యార్థులు పాఠశాలలను బంద్ చేయించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని ఇప్పటి వరకు నియమిం చలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఫీజు రి యాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జి ల్లా కార్యదర్శి దుర్గప్రసాద్, శ్రీనివాస్, దయాల్‌సింగ్, వరలక్ష్మీ, హిరణ్య, యాసిన్ పాల్గొన్నారు.

నవీపేటలో: పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను మూసి వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మండల కార్యదర్శి రాథోడ్ గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తాచాటాలి

● బీజేపీ స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ వడ్డీ మోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వడ్డీ మోహన్ రెడ్డి

బోధన్/ఎడపల్లి/రుద్రూరు/రెంజల్/వేల్పూర్,జూలై23(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ బోధన్ నియోజకవర్గంలో ఎంపీపీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలలో సత్తాచాటాలని బీజేపీ స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం బోధన్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక, సంస్థగత ఎన్నికలలో బీజేపీ సత్తాచాటాలని అందుకోసం బీజేపీ ప్రతీకార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ప్రధాన కార్యదర్శులు లక్ష్మారెడ్డి, వెంకటేష్, మండల కార్యదర్శులు జయరాం, సౌందర్య, కిరణ్, మాజీ అధ్యక్షులు మనోహర్, మాజీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని బీబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామ శివారులోగల అలీసాగర్ వద్ద మండల బీజేపీ అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ అధ్యక్షతన బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభారి నాగుల లక్ష్మి నారా యణ, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, జిల్లా కార్యదర్శి రాంచందర్, నాయకులు గెంటె శ్రీనివాస్, సాయి వేణు, మల్లెపూల శ్రీనివాస్, వివిధ గ్రామాల బీజేపీ పార్టీ నా యకులు, కార్యకర్తలు ఉన్నారు.

రుద్రూరులో: రుద్రూరు మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల వర్క్‌షాప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అలపాటి హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్దంగా ఉండాలని పేర్కొన్నారు. మండలంలో ఆరు ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల ప్రభారీ జిల్లా కౌన్సిల్ మెంబర్ తృప్తి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, కోశాధికారి కటిక రామ్‌రాజు, పార్వతి మురళి, మహిపాల్, రేపల్లి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్‌లో: స్థానిక సంస్థల కార్యశాలలో భాగంగా బుధవారం రెంజల్ మండల కేంద్రంలో బీజేపీ సన్నాహక సమావేశాన్ని మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, మాజీ జడ్పీటీసీ మేక విజయ, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజు, ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు గోపికృష్ణ, రాజు, రచ్చ సుదర్శన్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో: త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ మల్కన్న గారి మోహన్, మూల్గె మహిపాల్, మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు బేల్దారి నవన్‌లు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ నాయకులు ఏలేటి రమేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవి, పోతుల బాలకిషన్, రమేష్‌యాదవ్, శ్రీనివాస్, మల్లికార్జున్, బాల్కొండ నియోజక వర్గ నాయకులు మోహన్, మహిపాల్, మండల పార్టీ అధ్యక్షుడు బేల్దారి నవీన్, నాయకులు పద్దోల నాగేష్, రాజాగంగారాం, సతీష్, తీగెల మోహన్, బాస గంగాధర్, బద్దం రాజారెడ్డి, నోముల రమేష్, కృష్ణారెడ్డి, రమేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బంజారా సంఘం నాయకుడికి సన్మానం

నవీపేట,జూలై23(ఆంధ్రజ్యోతి): ఆలిండియా బంజారా సేవా సంఘం మండల ఉపాధ్యక్షులు ఫకీరాను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన బంజారా సేవా సంఘం నూతన కార్యవర్గంలో ఫకీరా మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, నవీపేట సొసైటీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, లోకం నర్సయ్య, షకీల్, హర్నామ్ సింగ్ పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన డీఎల్‌పీవో

ఏర్గట్ల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలను బుధవారం డీఎల్‌పివో శివకృష్ణ పరి శీలించారు. అందులో భాగంగా పాఠశా లలోని తరగతి గదులు, వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై ఆరాతీశారు.పాఠశాలలోని వి ద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని పాఠశాలపరిస రాల ను పరిశీలించారు.ఈకార్యక్రమంలో ఏపోసంధ్యా,ఎంపీవో పాల్గొన్నారు.

గిరిజన శాఖ మంత్రికి వినతిపత్రం అందజేత

సుభాష్‌నగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి):సాంఘీక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్‌కు వసతిగృహ సంక్షేమ అధికారుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. బుధవారం జిల్లాకు చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు వసతిగృహ సమస్యలపై, కామన్ మెనూపై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ముచ్చెందర్, అధ్యక్షుడు భాస్కర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ బ్యాంకు రెండో అంతస్తు ప్రారంభం

నిజామాబాద్, జూలై 23 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నూతనంగా నిర్మించిన రెండవ అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి, ఇతర పాలకవర్గం సభ్యులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బ్యాంకు నిధులతో సుమారు కోటి 40లక్షల వ్యయంతో సకల ఆధునిక వసతులతో కూడిన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ వసతలును సిబ్బంది సక్రమంగా వినియోగించుకుంటూ మరింత సమర్థవంతంగా పనిచేసి బ్యాంకు అభివృద్ధికి దోహదపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఈవో నాగభూషణం, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌రావు, జనరల్ మేనేజర్ సురేఖ, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

భీమ్‌గల్/ముప్కాల్/వేల్పూర్/కోటగిరి/మెండోర, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ నాయకులు గట్టు ఈశ్వర్ కోరారు. ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే మూడుదశల పోరాటంలో భాగంగా బుధవారం డీటీఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్‌కు వినతి పత్రం అందజేశారు. వచ్చే నెల 1న జిల్లా కేంద్రంలో,23నహైదారబాద్‌లో ధర్నాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.ఉపాధ్యాయుల పదో న్నతులు బదిలీలు వెంటనే చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను భర్తి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో జాన్‌విల్సన్,సంగీత,భూమేశ్వర్, రాజ్‌కుమార్, ఇమ్మానుయేల్ పాల్గొన్నారు.

ముప్కాల్‌లో:ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముప్కాల్ ఉపాధ్యాయ సంఘ పోరాట కమిటీ సభ్యులు ముప్కాల్ తహసీల్దార్ ముంతాజోద్దిన్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు ఓ. రమేష్, ఒడ్నాల శ్రీనివాస్, రఘు, గంగాధర్, పుట్టరాజేశ్వర్, మదర్, పిల్లి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో:మండలంలో పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పీఆర్‌టీయు సభ్యత్వ నమోదు చేశారు.మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోడదేవ నందం,నర్సింహ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పఠాని గంగాధర్, విజయ్‌కుమార్, రవికు మార్, ఉపాధ్యక్షుడు సురేష్, కార్యదర్శి చంద్రదేవ్, మండల కార్యదర్శి రాకేష్‌కుమార్ ఆధ్వర్యంలో అమీనాపూర్, వేల్పూర్, మోతె, రామన్నపేట్, అక్లూర్,వాడి, కొత్తపల్లి, పచ్చల నడ్కుడ గ్రామా లలోని ఉన్నత, ప్రాథమి కోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 85మంది ఉపాధ్యాయులను పీఆర్టీయూ సభ్యత్వ నమోదును చేశారు.

కోటగిరిలో:జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.కిషన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షులు బర్ల సాయిలు, ప్రధాన కార్యదర్శి ఉదయ్ చందర్, ఎంఈవో శ్రీనివాస్ రావు, పీఆర్‌టీయూ నాయకులు గంగారాజు, శానం సాయిలు, సుధీర్, పార్వతి, అర్షద్ హుస్సేన్, రవీందర్, సుమన, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

మెండోర: ఉపాధ్యాయ, ఉద్యోగుల పెం డిం గ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మెండోర మండల శాఖ ఆధ్వర్యంలో తహసీ ల్దార్ సంతోష్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూ టీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, రమేష్, రఘు, రాజేశ్వర్, డీటీఎఫ్ నాయకులు షేక్ మదర్ పాల్గొన్నారు.

స్టేట్ టీచర్ యూనియన్ సభ్యత్వ నమోదు

నవీపేట,జూలై23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో బుధవారం స్టేట్ టీచర్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. స్టేట్ టీచర్ యూనియన్ గత 78సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీచర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జేదీద్య పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న దృశ్యం

బోధన్/రుద్రూరు/కమ్మర్‌పల్లి,జూలై23(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. బుధవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా టీఎంఆర్ఎస్ బాలికల ప్రభుత్వ హస్టల్‌లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరులో: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కేవీ మోహన్, శ్యామ్ సుందర్ లు పాల్గొన్నారు.

లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష సందర్భంగా సెక్షన్ 163 అమలు

సుభాష్‌నగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఈనెల 27న లైసెన్సుడ్ సర్వేయర్ థియరీ మరియు ప్లోటింగ్ ఎగ్జామినేషన్ సందర్భంగా నిజామాబాద్ డివిజన్‌లోని పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమల్లో ఉండనున్నట్లు సీపీ సాయిచైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. పాటించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంభనకు కృషి చేస్తుంది

● ఆర్టీసీ సంబరాల్లో అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్

సుభాష్‌నగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంభనకు కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డిపో-1 బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది ఆర్టీసీ ద్వారా ప్రయాణం చేసిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంకిత్‌కుమార్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ పథకాలన్నీ మహిళల పేరుమీదనే అందజేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ పథకం నుంచి మొదలుకొని అన్ని పథకాలు మహిళలకే అందజేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా చిరు ఉద్యోగులకు లాభం చేకూరుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 239.17లక్షల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ప్రతీరోజు సుమారు లక్ష మంది ప్రయాణికులు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటుందన్నారు. అనంతరం కరీంనగర్ ఈడీ సాల్మాన్‌రాజ్ మాట్లాడుతూ ఆర్టీసీకి లక్ష్మి కల మహాలక్ష్మి పథకంతోనే వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రతీరోజు ప్రయాణించిన ప్రయాణికులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎం మధుసూదన్, నిజామాబాద్ డిపో-1 మేనేజర్ ఆనంద్, డిపో-2 మేనేజర్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరాంపూర్‌లో ఎస్‌డీఎఫ్ నిధులతో పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల,జూలై 23(ఆంధ్రజ్యోతి):మండ లంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో ఎస్సీబీసీ కమ్యూనిటీ హాల్‌లకు ఎస్‌డీఎఫ్‌ద్వారా రూ. 10లక్షల నిధులు మంజూరీ కాగా బుధ వారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్‌లు పనులు ప్రారంభించారు. నిధుల మంజూరీకి కృషి చేసిన ఇన్‌చార్జి మంత్రి సీతక్క, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్య క్రమంలో గ్రామంలో బీసీ, ఎస్సీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఎరువులు ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు

మాక్లూర్ , జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఎరువుల డీలర్లు రైతులకు ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయశాఖ అధికారులు హెచ్చరించా రు. బుధవారం మండలంలోని ఎరు వుల డీలర్ల షాపులలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ రోజు ఎరువుల నిల్వలు, ధరల పట్టికను తప్పని సరిగా తెలియజేయాలని కోరారు. యూరియాను అవసరం మేర మాత్రమే రైతులకు అందజేయాలని ఆమె కోరారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర వాటికి అమ్మరా దని అలాగే మండలంలో సరిపోయే ఎరువుల నిల్వలు ఉన్నాయని అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

డొంకేశ్వర్ , జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డొంకేశ్వర్, తొండాకూర్ గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. డొంకేశ్వర్ గ్రామంలోని కండెల సంధ్యారాణి రూ. 17వేలు, ఇలి యాస్ కు రూ. 26వేలు, సాకలి చిన్నయ్యకు రూ. 40వేలు, తొండకూర్ గ్రామం లో మద్దుల నరేష్‌కు రూ. 58 వేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. సీఎంఆర్ చెక్కులు మంజూరు చేయించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్‌రెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ వైయస్ గంగాధర్, దశగౌడ్, అశోక్ పాల్గొన్నారు.

ప్రజల కోసమే జీవితాంతం పనిచేసిన అచ్యుతానంద

ఆర్మూర్ , జూలై 23 (ఆంధ్రజ్యోతి): కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమత్రి అచ్యుతానంద జీవితాంతం ప్రజల కోసమే పనిచేశారని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు, సీపీఎం మండల కార్యదర్శి కుతాడి ఎల్లయ్య అన్నారు. బుధవారం ఆర్మూర్‌లోని సీపీఎం కార్యాలయం వద్ద కేరళ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ అచ్యుతానందకు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎంగా ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం ఆయన తీవ్రంగా కృషి చేశారని కొనియాడారు. కార్మికుడి స్థాయి నుంచి సీఎం స్థాయికి ఎదిగిన అచ్యుతానంద అనేక పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూమన్న, నవీన్, కుల్దీర్ శర్మ, లక్ష్మీ, సురేష్, గంగాధర్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా అక్రమంగా వినియోగిస్తే చర్యలు తప్పవు

కోటగిరి,జూలై23(ఆంధ్రజ్యోతి): యూరియాను అక్రమంగా వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ గంగాధర్ హెచ్చరించారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లోని పలు పౌల్ట్రీ ఫారంలోనూ తనిఖీలు చేశారు. పౌల్ట్రీ ఫారంలలో యూరియా ఏదైనా ఉపయోగానికి వాడుతున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోళ్లకు తినడానికి ఉపయోగించే ఆహార నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సునీల్ కుమార్, వ్యవసాయ అధికారులు రాజు, నిశిత తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల వితరణ

వేల్పూర్ , జూలై 23 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వేల్పూర్ ఎస్‌బీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో కుర్చీలను వితరణ చేశారు. బుధవారం ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ పచ్చల నడ్కుడ పాఠశాలకు వచ్చి కుర్చీలను స్థానిక హెడ్ మాస్టర్ రమేష్‌కుమార్‌కు అందజేశారు.ఈకార్యక్రమం హెచ్ఎం రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు గిరిజన కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్

సుభాష్‌నగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మూడు రోజుల శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 29, 30, 31 తేదీలలో శిక్షణ తరగతులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ముగింపు సమావేశానికి ఇంచార్జి మంత్రి సీతక్క హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతావత్ యాదగిరి, నగర అధ్యక్షుడు సుభాష్ జాదవ్, మాజీ ఎంపీపీ మోహన్, తదితరులు పాల్గొన్నారు. .

భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగ

నవీపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్టేషన్ ఏరియాలో బుధవారం రాత్రి తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. గిరిజన యువతులు, బాలికలు 9 రోజులుగా భక్తిశ్రద్ధలతో గోధుమలను మొలకలుగా పెంచారు. చివరి రోజైన బుధవారం తలపై గోధుమ మొలకల బుట్టలను తలపై పెట్టుకుని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు గిరిజన సంప్రదాయ నృత్యాలు చేశారు. పాడిపంటలు చల్లగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫకీరా, అర్జున్, లక్ష్మణ్, వీరేందర్, రాజారాం, షకీల్, నరహరి తదితరులు పాల్గొన్నారు.


స్టేషన్ ఏరియాలో తీజ్ పండుగ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే


టీటీడీలో శ్రీవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పోచారం

బీర్కూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువు దీరిన కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వారిని బుధవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి దర్శించుకున్నారు. స్వామి వారికి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు భక్తులు అన్నదాన నిర్వహణ కోసం విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి నెట్‌బాల్‌లో మెరిసిన అరవింద్


విద్యార్థి అరవింద్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రెంజల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్‌బిలోలి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన కొక్కొండ అరవింద్ అనే విద్యార్థి జూలై 18, 19వ తేదీల్లో తమిళనాడులో నిర్వహించిన 17వ సౌత్ జోన్ నేషనల్ నెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో జాతీయ స్థాయి మూడవ స్థానాన్ని పొందాడని నెట్‌బాల్ పోటీలలో జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన ఆరవింద్‌ను బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు రాణిస్తూ పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ పోటీలకు ఉపాధ్యాయుడు సతీష్ ఎంపిక


ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయుడు సతీష్

కామారెడ్డిటౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు వ్యాయామ ఉపాధ్యాయుడు కొడగంటి సతీష్ ఎంపికైనట్లు టీజీపేటా కామారెడ్డి జిల్లా అధ్యక్షకార్యదర్శులు స్వామిగౌడ్, అశోక్‌లు తెలిపారు. గురువారం నుండి ఈ నెల 30 వరకు వరకు చండీగర్ రాష్ట్రంలో 72వ జాతీయస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలలో తెలంగాణ కబడ్డీ టీంకు సతీష్ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- బాన్సువాడ మండల ప్రభారి చిదుర సాయిలు

బాన్సువాడ రూరల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవాలని మండల ప్రభారి చిదుర సాయిలు అన్నారు. బుధవారం బాన్సువాడ మండల స్థానిక ఎన్నికల కార్యశాల వర్క్ షాపును మండల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పైడిమల్ లక్ష్మీనారాయణ, నాయకులు బోగుడ శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ మహేష్, దత్తు, నాగరాజు, సాయిరెడ్డి పాల్గొన్నారు.

బోనస్ డబ్బుల కోసం రైతుల ఎదురు చూపులు

- వర్షాకాలం సాగు ప్రారంభమైన బోనస్ ఊసే లేదు
- రైతులకు తప్పని ఇబ్బందులు

ఆర్మూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తుంది. గత ఎన్నికల సందర్భంగా సన్నరకం వడ్లను సాగుచేసే రైతులకు క్వింటాళుకు ఐదువందల బోనస్ ఇస్తామని నాయకులు ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక గత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సన్న దాన్యానికి క్వింటాళుకు ఐదువందల చొప్పున బోనస్ డబ్బులు వారి ఖాతాలో జమ చేశారు. దీంతో రైతులు సంతోష పడ్డారు. అంతేకాకుండా సన్నరకం వరి సాగుచేయని రైతులు బోనస్ కోల్పోయామన్నా నిరాశకు లోనయ్యారు. ముందుగా పంటలు కోసిన రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో కాకుండా బయట మార్కెట్‌లో ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించారు. దీంతో వారికి బోనస్ డబ్బులు రాకుండా పోయాయి. కొంత ఆలస్యంగా విక్రయించిన వారికి బోనస్ డబ్బులు రావడంతో లాభపడ్డారు. దీంతో ప్రభుత్వం సన్నరకం దాన్యానికి బోనస్ అందజేస్తుందని భావించిన రైతులు గత రబీ సీజన్‌లో ఎక్కువ విస్తీర్ణంలో సన్నరకాలను సాగు చేశారు. జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలలో వరిపంట సాగు కాగా ఇందులో 80 శాతం సన్నరకాలే సాగు చేశారు. విస్తీర్ణం పెరిగి పంట దిగుబడి బాగానే వచ్చినప్పటికి రబీ సీజన్‌లో రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ చేయక పోవడంతో రైతులు ఆవేధనకు గురవుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ఒక్కసారి మాత్రమే బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమచేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. యాసంగి సీజన్‌కు సంబంధించి బోనస్ డబ్బులను రైతుల ఖాతాలో జమచేస్తే రైతులకు ఎక్కువ మేలు జరిగేదని వారు భావిస్తున్నారు.

కష్టపడి సన్నరకం సాగు చేసి..

రైతులు సన్నరకం వరి ధాన్యం సాగుచేస్తే బోనస్ డబ్బులు అధికంగా వస్తాయని భావించి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. సన్నరకం ధాన్యం సాగులో శ్రమ ఎక్కువగానే ఉంటుంది. సన్నరకాలు తెగుల్ల భారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సన్నరకాలకు తెగులు సోకితే దిగుబడి ఘననీయంగా తగ్గిపోతాయి. అంతేకాకుండా దొడ్డురకం ధాన్యం కంటే సన్నరకం ధాన్యం పంట ఇరవై ఐదు నుంచి నెల రోజులు ఆలస్యంగా వస్తుంది. దీంతో రైతులకు శ్రమ అధికంగానే ఉంటుంది. రైతులకు క్వింటాళులుకు ఐదువందల చొప్పున బోనస్ డబ్బులు జమచేస్తే శ్రమకు తగిన ఫలితం లభించేది.


ఆర్మూర్ ప్రాంతంలో సాగుచేస్తున్న వరి పంట

రైతులకు తప్పని ఇబ్బందులు..

ప్రతీసారి రైతులకు ఏదో ఒక రూపంలో ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయి. జూన్‌లో పంటసాగు చేసే కాలం కావడంతో రైతులకు డబ్బులకు ఇబ్బంది ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో తమకు ఎంతోకొంత మేలు జరుగుతుందని రైతులు భావించారు. నిధుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగకపోగా యాభై వేల నుంచి లక్షల రూపాయల రుణం పొందిన వారి సైతం వివిధ కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరి కంటే ఎక్కువ వ్యక్తులు రుణాలు పొందిన వారు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులో పేర్ల తప్పులు లాంటి చిన్నచిన్న కారణాల చేత రైతులకు రావాల్సిన మాఫీ రాకుండా పోయిందని వారంటున్నారు. కుటుంబంలో ఎంతమంది వ్యవసాయ రుణాలు పొందిన కుటుంబానికి రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేస్తే అందరికి న్యాయం జరిగేదని రైతులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం ఖరీఫ్‌లో పూర్తిస్థాయిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు వేయడం రైతులకు ఊరటనిస్తుంది. అదే విధంగా ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

బుస్సాపూర్ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ


బుస్సాపూర్‌లో బోనాలు ఎత్తుకున్న పాఠశాల విద్యార్థులు

మెండోర, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుస్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం దేవతలకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల నుంచి గ్రామ వీధుల గుండా విద్యార్థులు తెలుగు సంప్రదాయ పద్దతిలో మంగళ హారతులతో బోనాలు ఎత్తుకొని పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, దాండియా ఆటలతో డప్పు సప్పులలో దుర్గమ్మ, పోచమ్మ దేవతలకు బోనాలు సమర్పించారు. విద్యార్థులు గ్రామ దేవతలుగా, పోతరాజుల వేషదారణలు ఆకట్టుకున్నాయి. స్కూల్‌లో బోనాల పండుగ సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో యూటీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బషీరాబాద్‌లో బోనాల ఊరేగింపులో పాల్గొన్న విద్యార్థినులు

బషీరాబాద్ పాఠశాలలో..

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం బోనాల సంబరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. కొందరు విద్యార్థినులు అమ్మవారి వేషధారణలో ఆకర్షించారు. విద్యార్థినులు బోనాలు ఎత్తుకుని గ్రామంలోని ప్రధాన వీధులగుండా ఊరేగింపు నిర్వహించి స్థానిక బస్టాండ్ వద్ద గల ముత్యాల పోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనక గంగాధర్, ఉపాధ్యాయులు మధుసూదన్, మహిళా ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



విద్యాలయ బోధన సిబ్బందితో నూతన బాలికలు వీరే

కేజీబీవీలో విద్యార్థినులకు స్వాగత సంబురాలు

- డ్యాన్సులు, పాటలతో అలరించిన కేజీబీవీ

నిజాంసాగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో (కేజీబీవీ) బుధవారం ఆరవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన బాలికలకు విద్యాలయ అధ్యాపక బృందం విద్యార్థినీలు వెల్కమ్ సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో భాగంగా 2025-2026 విద్యా సంవత్సరంలో కస్తూర్బా విద్యాలయంలో విద్యాభ్యాసం కోసం వచ్చిన నూతన బాలికలకు వెల్కమ్ పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు డ్యాన్సులు, పాటలతో విద్యాలయం ఏడవ తరగతి నుంచి పదవ తరగతి, 12వ తరగతి బాలికలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కస్తూర్బా విద్యాలయంలో పండుగ వాతవారణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సరోజనతో పాటు ఉపాధ్యాయురాలు బృందం పాల్గొన్నారు.

రైస్‌మిల్లుల్లో సంయుక్త తనిఖీలు


తనిఖీలు చేపడుతున్న దృశ్యం

దోమకొండ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దోమకొండ మండల పరిధిలోని రైస్‌మిల్లులు, కోళ్లదాన పరిశ్రమల్లో పోలీసు, రెవిన్యూ, వ్యవసాయశాఖ అధికారులు బుధవారం సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయానికి వాడాల్సిన యూరియాను ఇతర పరిశ్రమలకు వాడుతున్నారని ఫిర్యాదుతో ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని, ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని ఈ సందర్భంగా గుర్తించామని అధికారులు తెలిపారు. అవసరం మేరకు మాత్రమే యూరియా వాడుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, ఎస్సై స్రవంతి, ఏవో మణిదీపిక, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

వర్షాలు కురుస్తున్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దోమకొండ ఎస్సై స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్లపై కేజీవీల్స్ నడపవద్దని, రైతులు వ్యవసాయ బావుల వ ద్ద విద్యుత్ షాక్‌కు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను చెరువు, కుంటలు, కాలువలలో ఈతకు వెళ్లనివ్వవద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్య ఉన్న 100కి కాల్‌చేయాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు 170 గ్రీన్ బోర్డులు


గ్రీన్ చాక్ బోర్డులు అందజేస్తున్న దృశ్యం

బాన్సువాడ రూరల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని 60ప్రభుత్వ పాఠశాలలకు బుధవారం 170 గ్రీన్ చాక్‌బోర్డులు వచ్చినట్లు ఎంఈవో నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైనా సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు.

వంతెన నిర్మాణం హుళక్కేనా..?


వంతెన నిర్మాణం లేక పాట్లు పడుతున్న వాహనదారులు


నిజాంసాగర్ ప్రాజెక్టు 20 వరద గేట్లు ఇవే

- వంతెన నిర్మాణం కోసం మంజూరైన నిధులు ఏమయ్యాయి ?
- వంతెన నిర్మాణం లేక ప్రజల పాట్లు
- పట్టింపు లేని పాలకులు అధికారులు

నిజాంసాగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): పెద్దరేపల్లి - చిన్నా ఆరేపల్లి - ఆరేడు గ్రామాలకు వారధిగా వెళ్లే రహదారిపై 20 గేట్ల క్రింది భాగాన్నే వంతెన నిర్మాణం అయ్యేనాని గ్రామాల ప్రజలు పాలకులను, అధికారులను ప్రశ్నిస్తున్నారు. నిజాంసాగర్ మండలం పెద్దారెపల్లి - చిన్నా ఆరేపల్లి - ఆరేడు గ్రామాలకు అనుసంధానం చేసి తెలుగుదేశం ప్రభుత్వంలో ఫార్మేషన్ రోడ్ నిర్మాణంతో పాటు ఉపాధి హామీ పథకం కింద మెటల్ రోడ్డు నిర్మాణం చేశారు. ఈ మూడు గ్రామాల వారధిగా ఉన్న ఏ రహదారి వెంటనే బ్రాహ్మణపల్లి, మాసంపల్లి గ్రామాలకు వాహన దారులు ప్రజలు వెళుతూ ఉంటారు. ఈ రహదారి వెంటనే బాన్సువాడ డిపో అధికారులు అచ్చంపేట, పెద్దారెపల్లి, చిన్నా ఆరేపల్లి, బ్రాహ్మణపల్లి మీదుగా మాసంపల్లి శంకరంపేటలకు ఆర్టీసీ బస్సు నడుపుతూ ఉండేవారు. కాలక్రమీనా అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా శంకరంపేటకు నడిపే బస్సును రద్దు చేశారు. బడి పిల్లల సౌకర్యార్థం నిజాంసాగర్ నుంచి పల్లె పల్లె తిరుగుతూ ఈ గ్రామాలకు ఉదయం సాయంత్రం బస్సు నడుపుతూ ఉం టారు. కానీ గ్రామాల ప్రజలు నిజాంసాగర్ పిట్లం శంకరంపేట్ నారాయణఖేడ్ వెళ్లాలంటే అనేక పాట్లు పడుతూ ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తూ ఉంది. జాతీయ రహదారి 161 నుండి బ్రాహ్మణపల్లి నుండి నిజాంసాగర్ ప్రాజెక్టు రోడ్డు వరకు దాదాపు నాలుగు కిలోమీటర్ల రోడ్డును 2004నే బీటీ రోడ్ నిర్మాణం చేశారు అప్పట్లో 10 సంవత్సరాల పాటు ఆర్టీసీ బస్సు ఈ దారి ఉందని నిజాంసాగర్ ప్రాజెక్టు మీదుగా నిజాంసాగర్ శంకరంపేటలకు బస్సు నడుస్తూ ఉండేది. అప్పట్లో ఐదు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం ఉండేది. పెద్ద ఆరేపల్లి చిన్నారేపల్లి వారధి అయినా ఈ రహదారిని తెలుగుదేశం ప్రభుత్వంలో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం చేసి మెటల్ రోడ్డు కూడా వేశారు. ఈ రహదారిని పంచాయతీరాజ్ అధికారులు నిర్వహణ చేయాల్సిన ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా రహదారి ఎంత గుంతలమయమైనప్పటికీ వాహనదారులు అనేక పాట్లు పడుతూనే ఉన్నారు. 20 వరద గేట్ల కింది భాగాన ఉన్న ఈ రహదారిలో హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌డిఎఫ్ నిధుల కిందట 70 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అధికార పార్టీ పాలకులు తుంగలో తొక్కారు. ఏడాది గడుస్తున్న నిజాంసాగర్ 20 వరద గేట్ల కింది భాగంలో ఉన్న ఈ రహదారి వెంటనే వంతెన నిర్మాణం చేపట్టి వీటిలో నిర్మాణం చేయాలని అప్పట్లో ప్రణాళిక రూపొందించారు. ఈ రహదారి పంచాయతీరాజ్ రహదారి నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టు రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల దూరం కూడా బీటీ రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు రూపొందించింది. తెలంగాణ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో ఈ గ్రామాలను కలిపే వారధి రహదారిపై వంతెన నిర్మాణం పూసే లేకుండా పోయింది. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాల గ్రామాలను దృష్టిలో ఉంచుకొని పాలకులు అధికారులు వంతెన నిర్మాణంతో పాటు బీటి రోడ్డు నిర్మాణం గ్రామాల ప్రజల పాట్లను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



దేవాలయ స్థలం పరిశీలన

గాంధారి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దత్తాత్రేయ మందిరం ఆలయానికి సంబంధించిన స్థలవివాదాన్ని బుధవారం డీఎల్ పీవో సురేందర్ పరిశీలించి గ్రామస్తుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఎలాంటి షాపులు నిర్వహించరాదని అన్నారు. గుడి స్థలం 4048లో నిర్మాణం చేపట్టారని 1046కు సంబంధం లేదని డీఎల్‌పీవో అన్నారు. స్థలం ఏదైనా వివాదం ఉంటే గ్రామస్తుల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రదీప్ కుమార్, ఎంపీఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

'స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి'

తాడ్వాయి/లింగంపేట్/పెద్దకొడప్‌గల్/గాంధారి/నసురుల్లాబాద్/మద్నూర్/ఎల్లారెడ్డి జూలై 23 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సెక్రెటరీ ఆకుల విజయ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండల అధ్యక్షుడు సం తోష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు లింగారావు, గంగారెడ్డి, వెంకట్రావు, హోటల్ శీను, సాయిరెడ్డి, బొక్క నర్సారెడ్డి, దత్తు, మండల ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

లింగంపేట : మండలంలో ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఇన్‌చార్జీ ఆకుల విజయ అన్నారు. ఆమె గురువారం లింగంపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటేలా కార్యకర్తలు పనిచేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు క్రాంతికుమార్, స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ మురళి, జిల్లా కౌన్సిల్ మెంబర్ రాంచందర్ ఉన్నారు.

పెద్దకొడప్‌గల్ : రానున్న రోజుల్లో జరగనున్న స్థానికసంస్థల ఎన్నికల్లో బీజేపీ నాయకులు ఏకతాటిపై నిలిచి తమ సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పాపనేశ్వర ఆలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మండల కేంద్రంలో జరిగే సమావేశానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులకు, మాజీ ఎమ్మెల్యే అరుణతారకు మండల నాయకులు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, మండల అధ్యక్షులు సుభాష్, ఉపాధ్యక్షులు సర్‌కొండ వార్ రమేష్,నాయకులు హన్మాండ్లు, తానాజీ, జ్యోషి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు సత్తాచాటాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం గాంధారి మండల కేంద్రంలో స్థానిక బీజేపీ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీకాంత్, బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు, జిల్లా నాయకులు సాయిబాబా, కటికే హుస్సేన్, రామ్ సింగ్, రమేష్, నాందేవ్ పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలమైందని బీజేపీ నాయకులు అన్నారు. బుధవారం అంకోల్ గ్రామంలో సమావేశం నిర్వహించారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సతీష్, మండల ఎన్నికల కన్వీనర్ శంకర్ నాయక్, శక్తి కేంద్రం ఇంచార్జీలు పాల్గొన్నారు.

మద్నూర్ : రాబోయే స్థానిక సంస్థల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు తెప్ప తుకారాం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఇంచార్జి మల్లికార్జున్ దేశాయి, నాయకులు కృష్ణ పటేల్, బాలకిషన్, పండిత్ రావు పటేల్, యాదవ్, ప్రవీణ్, శంకర్ పటేల్, హనుమాన్లు శివకుమార్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి సీట్లను కైవసం చేసుకోవాలని బిజెపి నాయకులు బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింలు, పట్టణ అధ్యక్షుడు ఆగల్ దివిటి రాజేష్, ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే పాల్గొన్నారు.

పద్మశాలి సంఘ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

తాడ్వాయి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పద్మశాలి సంఘ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు పద్మశాలి సంఘ సభ్యులు తెలిపారు. అధ్యక్షులుగా గుర్రపు నారాయణ, నందివాడ మండల ప్రధాన కార్యదర్శిగా కొండ రమేష్, తాడ్వాయి కోశాధికారిగా కూడికల చంద్రం, బ్రాహ్మణపల్లి ఎన్నుకున్నారు.

కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పోలీసుల నిఘా

లింగంపేట, జులై 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భోజనం చేయనున్న మాజీ ఎంపీపీ దళిత నాయకుడు ముదాం సాయిలు ఇంటి పరిసరాలను గురువారం ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి ఎస్సై దీపక్‌కుమార్‌లు పరిశీలించారు. సెక్యూరిటి పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని వారు తెలియజేశారు.

వాంతులు,విరోచనాల భారిన పడిన వారికి చికిత్స

కామారెడ్డిటౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి):జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బుధవారం తాడ్వాయి మండలం దేమికలాన్‌లో వాంతులు,విరోచనాల భారిన పడిన వారికి చికిత్సను అందించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి గ్రామాన్ని సందర్శించామని ప్రాథమికంగా డయేరియా వ్యాధి భారినపడినట్లుగా గుర్తించామని డీయంహెచ్‌వో చంద్రశేఖర్ తెలిపారు.

'పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం'

జుక్కల్, జూలై 23త (ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజవర్గంలో నిరుపేద కుటుంబాలకు రేషన్‌కార్డులు ఇచ్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ పేర్కొన్నారు. బుధవారం జుక్కల్ మండలం ఏడికి గ్రామంలో నిరుపేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేసి అనంతరం ఆమె మాట్లాడారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో 10 సంవత్సరాలు ఉన్న నిరుపేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని ఆమె విమర్శించారు.

'స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి'

నసురుల్లాబాద్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, వెంకట్, అల్లం రాములు, గంపల శంకర్, మోసిన్, లక్ష్మణ్,రాజు, రమేష్, సాయిలు, రేహాన్, గంగాధర్, సాయిబాబా, రమేష్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏడీఏ

మద్నూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను సలాబత్‌పూర్‌లో మార్కెటింగ్ చెక్‌పోస్టులను బిచ్కుంద సహాయ వ్యవసాయ సంచాలకులు అమీనాబి యూరియా సరఫరాను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, తహసీల్దార్ ముజీబ్, ఎస్ఐ విజయ్ కొండా, ఏఈవో విశాల్, సౌమ్య పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

బీర్కూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బరంగేడ్గిలో బుధవారం లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు హవగిరి రావ్ దేశాయ్, రాజు, లక్ష్మణ్, రమేష్, గంగారం, కామప్ప, మనోజ్, వీరప్ప, లాలయ్య, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



బాన్సువాడలో తరగతులను బహిష్కరిస్తున్న విద్యార్థిసంఘ నాయకులు

బాన్సువాడటౌన్/బిచ్కుంద/భిక్కనూర్/మద్నూర్/కామారెడ్డి టౌన్,జూలై 23 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. బాన్సువాడ డివిజన్ కేంద్రంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల తరగతులను బహిష్కరించారు.

బిచ్కుంద : మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ విజయవంతమైందని మండల అధ్యక్షుడు అక్షయ్‌కుమార్ తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్స్, ఎంఈఓ, డీఈవో, పోస్టులను భర్తీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో నాయకులు అజీజ్,అఖిల్, సాయి కిరణ్, తేజ, శివ,విద్యార్థులు పాల్గొన్నారు

భిక్కనూరు : విద్యాసంస్థల బంద్ కార్యక్రమం బుధవారం విజయవంతమైంది. ప్రైవేటు పాఠశాలలు ఉదయం నుంచే బంద్ పాటించగా విద్యార్థి సంఘాల నాయకులు తెరిచి ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేయించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ పాటించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు.

కామారెడ్డిటౌన్ : ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హతలేని డీఈఓ లను వెంటనే తొలగించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ ఆకుల బాబు డిమాండ్ చేశారు.బుధవారం తహసీల్దార్ జనార్ధన్‌కు వినతి పత్రం అందించారు.

ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి


గోదాంలో ఎరువులను పరిశీలిస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూలై 23(ఆంధ్రజ్యోతి): విండో పరిధిలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి రాంమోహన్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి విండోను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న ఎరువులను పరిశీలించి విండో కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విండో రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, ఎరువుల సమస్య రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి సురేష్, విండో చైర్మన్ రాజాగౌడ్, సీఈవో మోహన్‌గౌడ్, విండో సిబ్బంది పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్ : మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను బుధవారం డీఏఓ మోహన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరి యా నిల్వలు పరిశీలించి రైతులకు ఇబ్బంది కల్గకుండా స్టాక్ బోర్డులో రోజువారిగా స్టాక్ అప్‌డేట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ అపర్ణ, ఏవో పవన్ తదితరులు పాల్గొన్నారు.

చుక్కాపూర్‌లో మొక్కలు నాటిన చైర్మన్

మాచారెడ్డి, జూలై 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని చుక్కాపూర్ ఆలయ పరిసరాల్లో బుధవారం ఆలయ చైర్మన్ కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుబాబుల్, మర్రి, వేప, తులసి, పలురకాల 80 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో ఈవో ప్రభురాంచంద్రం, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, సభ్యులు లక్ష్మీరాజ ం, రాజారెడ్డి, దేవయ్య, ఆంజనేయులు, శంకర్‌గౌడ్, బాల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎఫ్, ఈఎస్‌ఐ సదుపాలయాలు కల్పించాలి

లింగంపేట, జులై 23 (ఆంధ్రజ్యోతి) : ఇప్పటికీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సదుపాలయాలు కల్పించలేదని బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్ది శివయ్య అన్నారు. ఆయన గురువారం లింగంపేట మండల కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంఘ్ 70సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా లింగంపేట ఆటోస్టాండ్ వద్ద బీఎంఎస్ జెండాను ఎగురవేశారు. కార్మికులలో దేశభక్తిని పెంపొందిస్తుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆటో స్టాండ్ అధ్యక్షుడు సిరాజ్, అంజయ్య, సర్దార్, నాగరాజు ఆటో డ్రైవర్లు ఉన్నారు.

వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు

● ట్రాన్స్‌కో ఏఈ గోపికృష్ణ


ప్రత్యేక విద్యుత్ లైన్ వేస్తున్న సిబ్బంది

మద్నూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలో విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని మద్నూర్ ట్రాన్స్ కో ఏఈ గోపికృష్ణ తెలిపారు. బుధవారం ఆంధ్రజ్యోతిలో విద్యుత్ కోతలతో ఇబ్బందులు అనే కథనానికి జిల్లా అధికారులు స్పందించి మద్నూర్ ఏఈని వివరణ ఇవ్వాలని ఆదేశించారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి జిన్నింగు పరిశ్రమలకు మద్నూర్ పట్టణం నుంచి ప్రత్యేక ఫీడర్ వేయడం వల్ల విద్యుత్ సరఫరా చేయడానికి కొత్త లైన్ వేస్తున్నామని అందుకుగాను విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, ఆ పనులు పూర్తికాగానే వినియోగదారులకు విద్యుత్తు సమస్య లేకుండా చూస్తామని అన్నారు. మద్నూర్, పెద్ద ఎక్లారా, సోమూర్ సబ్ స్టేషన్ పరిధిలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తామని అన్నారు. విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్న సమయంలో ప్రజలకు అప్రమత్తం చేస్తామని పేర్కొన్నారు.

స్థానిక రిజర్వేషన్లపై ఉత్కంఠ

(5వ పేజీ తరువాయి)

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాని సవరణకు చర్యలు చేపట్టింది. పాత రిజర్వేషన్ల పద్దతిని రద్దుచేసింది. రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలుకు రంగం సిద్దంచేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా గతంలో ఉన్న రిజర్వేషన్‌లు అన్ని మారిపోనున్నాయి. ఆయా గ్రామాల్లో గత సంవత్సరం వచ్చిన రిజర్వేషన్‌లు ఈసారి వచ్చేఅవకాశం ఉండదు. జిల్లాలో బీసీలకు 42శాతం,ఎస్‌టీకు 7శాతం, ఎస్‌సీలకు 15శాతంతో పాటు అన్ని కేటాగిరిలలో మహిళలకు కూడా రిజర్వేషన్‌లు అమలుచేయాల్సిఉంది. జిల్లాను, మండలాన్ని యూనిట్‌గా చేసుకుని సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్‌లు కేటాయించాలంటే ఆయా ప్రాంతాల్లో ఉన్న ఆయా కులాల జనాభా ఆధారంగా మొదట మండల పరిషత్‌లకు ఆ తర్వాతగ్రామ పంచాయతీలలో అమలుచేసే అవకాశం ఉంది. దీంతో గత ప్రభుత్వ హాయంలో కేటాయించిన పాత రిజర్వేషన్‌లు అన్ని మారిపోనున్నాయి.

మంచం పట్టిన దేమికలాన్

(5వ పేజీ తరువాయి)

ఎంపీడీవో, వైద్యాధికారి విచారణ చేయగా భూమయ్య కామెర్ల వ్యాధితో మృతిచెందాడని, మెట్టు స్వామి తన తండ్రి మృతి చెందగా దశదినకర్మ రోజున మాంసం తిని మద్యం తినడంతో పాటుగా ఈ నెల 21న తన వ్యవసాయ బావి వద్ద పత్తికి పురుగుల మందును ఎటువంటి జాగ్రత్తలుగా తీసుకోకుండా పిచికారీ చేయడం కారణంగా మృతిచెందాడని తెలిపారు. డయేరియాతో బాధపడుతున్న గ్రామంలోని 14 మంది ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. గ్రామస్థులు శుభ్రమైన ఆహారం తినాలని, శుద్ధమైన నీరు తాగాలని తెలిపారు. గ్రామంలో డయేరియాతో సంభవించలేదని, ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మొద్దన్నారు.

నూతన వన దుర్గమ్మ దేవాలయానికి విరాళం

రామారెడ్డి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోసానిపేట్ గ్రామానికి చెందిన ఒడ్డెర సంఘం ఆధ్వర్యంలో నూతన వన దుర్గమ్మ దేవాలయానికి 5,116(ఐదువేల ఒక వంద పదహారు రూపాయలు) రామారెడ్డి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

'అంటు వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి '

రామారెడ్డి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంటువ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని రామారెడ్డి పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సురేష్ పేర్కొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో బుధవారం పలు ప్రాంతాల్లో పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ , ఎఎన్ఎం లింబమ్మ, ఆశ కార్యకర్తలు ప్రమీల, మంజుల, రజిత పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్ అందించిన నాయకులు

గాంధారి, జూలై 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన తాడ్వాయి భవితకు ఇటీవల బాబు జన్మించాడు. డెలివరి సమయంలో కేసీఆర్ హయాంలో గత ప్రభుత్వం కేసీఆర్ కిట్ అందించిందని కాని ఇప్పుడు కేసీఆర్‌కిట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రద్దుచేసిందని బాధపడుతూ బీఆర్ఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ట్విట్టర్‌లో మేసెజ్ చేశారు. దీంతో స్పందించిన ఆయన మాజీ ఎమ్మెల్యే సురేందర్‌తో మాట్లాడి కేసీఆర్ కిట్‌ను అందేలా చూడాలని సూచించడంతో స్థానిక నాయకులు కేసీఆర్ కిట్‌ను అందించారు.

మేరు సంఘం ఆధ్వర్యంలో అఖండ హరినామ సప్తహ

బాన్సువాడటౌన్ , జూలై 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో బుధవారం అఖండ హరినామ సప్తహ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమలో కొత్తకొండ భాస్కర్ , బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ , శంకర్‌గౌడ్ , కోనాల గంగారెడ్డి , ఉమేశ్ , చీకట్ల రాజు , గంగారాం తదితరులున్నారు.

విఠలేశ్వరాలయంలో భజన

మద్నూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో నామ్ దేవ్ మహారాజ్ పుణ్యతిథి సందర్భంగా భజన కీర్తన కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం సంత శిరోమణి నాందేవ్ మహారాజ్ సమాధి పొందిన రోజు మేరు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం అర్చన, అభిషేకము, పూజ కార్యక్రమాలతో పాటు సంత నాందేవ్ మహారాజ్ జీవిత చరిత్రపై ప్రవచనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మండల కేంద్రంలోని మేరు సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

పోచారం భాస్కర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

బాన్సువాడటౌన్ , జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు బుధవారం బాన్సువాడ నియోజకవర్గంలో ఘనంగా రిగాయి. అభిమానులు , నాయకులు , కార్యకర్తలు రాత్రి నుండే కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. యువనాయకుడు భాస్కర్‌రెడ్డి తల్లిదండ్రులు ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు , ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అభిమానుల మధ్య తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు , కార్యకర్తలు , యువకులు తదితరులున్నారు.

బాన్సువాడ రూరల్: బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్, బోర్లం, కోనాపూర్, రాంపూర్ తాండా, పోచారం తదితర గ్రామాల్లో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాస్కర్‌రెడ్డి భవిషత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని దేవుళ్లను ప్రార్థించినట్లు తెలిపారు. భాస్కర్‌రెడ్డి అభిమాని అయిన పోచారం మాజీ ఎంపీటీసీ విజయ్‌గౌడ్ అందజేసిన కిచెన్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, సాయిరెడ్డి, హన్మండ్లు, విజయ్‌గౌడ్, అనీల్, లతీఫ్, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీర్కూర్ : మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల మాజి డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

జాతీయ కుటుంబ యువజన పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జాతీయ కుటుంబ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దారిద్రరేఖకు దిగువనున్న కుటుంబంలో ప్రధాన పోషకుడు (కుటుంబ పెద్ద) మృతి చెందినప్పుడు ఆ కుటుంబానికి రూ. 20 వేలు ఒక్క పర్యాయంగా ఆర్థికసహాయం అందించడం కోసం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఆమ్ ఆద్మీ భీమా యోజన, జనశ్రీ భీమా యోజన, అపద్బాంధవుడు పథకం ద్వారా సహాయం పొందిన కుటుంబాలు ఈ పథకానికి అనర్హులని తెలిపారు.

'పుస్తక నిర్వహణ సక్రమంగా చేసుకోవాలి'

రాజంపేట, జూలై 23(ఆంధ్రజ్యోతి): గ్రామసంఘాల పరిధిలో చిన్నసంఘాలు సక్రమంగా సమావేశాలు నిర్వహించి పుస్తక నిర్వహణ చేసుకోవాలని డీపీఎం సురేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మహిళాసమాఖ్య సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం నుంచి తీసుకున్న ప్రతి అప్పు ఆదాయ అభివృద్ధికి వినియోగించాలని ఎవరైన సభ్యులు మొండి బకాయిలు ఉన్న వారి నుంచి రికవరీ చేయించాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, అధ్యక్షుడు లక్ష్మీ, సీసీలు భాగయ్య, సాయిలు, రమేష్, శ్రీనివాస్, స్వామి, అకౌంటెంట్ ప్రశాంతి, గ్రామసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు

సదాశివనగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): కల్వకుంట్ల రామారావు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో తెలంగాణకు మంచి రోజులు రాబోతున్నాయని మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు అన్నారు. గురువారం కేటీఆర్ జన్మదినం ఉన్నందున బుధవారం సదాశివనగర్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహం వల్ల కేటీఆర్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

సదాశివనగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రెండవసారి కొప్పుల నర్సారెడ్డి, సెక్రెటరీగా వి.కమలాకర్ రావు, ట్రెజరర్‌గా కోతిలింబారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ ఫస్ట్ వైస్ గవర్నర్ విజయలక్ష్మీ, సెకెండ్ గవర్నర్ నరసింహారాజు, రిజినల్ చైర్‌పర్సన్ అనిత, హాజరుకావడంతో నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ కోఆర్డినేటర్ రాజన్న, మెంబర్ నరసింహ, లైన్స్‌క్లబ్ సభ్యులు గాదారి గంగారెడ్డి, గాదారి రాజిరెడ్డి, టీచర్ ద్దు శ్రీనివాస్‌రెడ్డి, వైట్ల శ్రీనివాస్, వడ్ల రాజేందర్, నల్ల మహిపాల్‌రెడ్డి, రాములు, జనగామ గంగారెడ్డి పాల్గొన్నారు.

'పౌష్టికాహారం తీసుకోవాలి'

సదాశివనగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రజలు సరైన పౌష్టికాహారం ఏ విటమిన్ ఉన్న ఆహారం తీసుకుని కళ్లను కాపాడుకోవాలని కంటి వైద్యులు హరికిషన్‌రావు తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 36మందికి కంటి పరీక్షలు నిర్వహించి 13 మందికి దృష్టిలోపం ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి ఆస్మా, సీహెచ్‌వో నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో ఓ మోస్తారు వర్షం

బాన్సువాడటౌన్ , జూలై 23 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ పట్టణంలో ఓ మోస్తారు వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా వరణుడు ముఖం చాటేయడంతో అన్నదాతలు ఆందోళన చెందారు. బుధవారం కురిసిన ఓ మోస్తారు వర్షంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డీఎల్‌పీవోకు వినతిపత్రం అందజేత

ఎల్లారెడ్డి రూరల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాన్ని పెంచకుండా తగ్గించడం సరికాదని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ పనికి తగినవేతనాన్ని అందించాలని కోరుతూ ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని కంప్యూటర్ ఆపరేటర్లు బుధవారం డీఎల్‌పీవో సురేందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్ మండలాల కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీకాంత్, తిరుపతి, గంగాప్రసాద్, చిరంజీవులు, రవి, శివ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో సైబర్ మోసం

బాన్సువాడ రూరల్, జూలై 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తబాద్ గ్రామానికి చెందిన రాజు తన ఫోన్‌కు వచ్చిన గుర్తుతెలియని సందేశాన్ని ఓపెన్ చేయడం వల్ల రూ.లక్షా30వేలు తన ఖాతా నుంచి పోయినట్లు, మేసేజ్ వచ్చింది. అట్టి డబ్బులు సైబర్ నేరగాళ్లు దొంగిలించినట్లు 1930కు బాధితుడు ఫోన్‌చేసి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మండల అశోక్ మాట్లాడుతూ తరచూ సైబర్ నేరాలు జరుగుతున్న ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, గుర్తుతెలియని ఏపీకే లింకులను ఓపెన్ చేయవద్దని ఆయన తెలిపారు

ప్రభుత్వ మోసాన్ని ఎండగడుదాం

ఎల్లారెడ్డి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మోసాన్ని ఎండగడుతాం అని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మంథని సామెల్ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి ప్రాంగణంలో ఏర్పాటు చేశారు . ఆగస్టు 5న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాక సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని పెన్షన్ దారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు ఆది మూలం సతీష్ కుమార్, నాయకులు పద్మారావు రామగల్ల శివానందం, పౌలు, రాజు నాగరాజు, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

'ఒక కుటుంబం ఓట్లు ఒకే వార్డులో ఉండాలి '

బీర్కూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఒక కుటుంబం ఓట్లు వివిధ వార్డుల్లో ఉన్నాయని, అలాంటి ఓట్లను గుర్తించి ఒకే వార్డులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ జీపీ కార్యదర్శులను, కారో బార్లను ఆదేశించారు. బుధవారం బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో ఓటర్ల జాబితా పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏ పీఎం గంగాధర్, హౌసింగ్ ఏఈ హన్మంతు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం'

పెద్ద కొడప్‌గల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిపి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రదీప్, రేషన్ డీలర్ అశోక్‌పటేల్, కాంగ్రెస్‌నాయకులున్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి		బాన్సువాడ	
దర్శన్	మై బేబీ	మహేశ్వరి	జూనియర్
ప్రియా 70	జూనియర్	వెంకటేశ్వర	కొత్తపల్లిలో ఒకప్పుడు
ప్రియా 35	కొత్తపల్లిలో ఒక్కప్పుడు		

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	120	140	170
వెన్‌కాబ్(కిలో)	130	160	190

